తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com


ఆదివారం, జూన్ 15, 2025 | సంపుటి-1 సంచిక-185 పేజీలు-11

The Largest Readers Local Digital Daily



# అప్పు పుట్టేదెట్లా?

- వ్యవసాయ సాగుకు పెట్టుబడుల కాలం
- కరోనా తర్వాత మారిన ఆర్థిక పరిస్థితులు
- అప్పులకు వడ్డీలు చెల్లించలేక అవస్థలు
- చతికిల పడ్డ వడ్డీ వ్యాపారం
- డబ్బు కావాలంటే తాకట్టే ఆధారం...
- ఆర్థిక మాంద్యంలో మార్కెట్
- సామాన్యునికి తప్పని తిప్పలు



నమ్మకానికి పుట్టినిల్లు పల్లెలు.. పల్లెలు ఎంత స్వచ్ఛమైనదో పల్లె మనుషులు అంతే స్వచ్ఛమైనవారు.. ఒక వంద రూపాయలు అప్పు తీసుకుంటే ఇచ్చిన వ్యక్తి కంటే తీసుకున్న వ్యక్తికే చెల్లించాలనే ఆరాటం ఉండేది... లక్షల రూపాయలు కాగితాలు లేకుండా ఒక్క మాటతో చేతులు మారేవి.. కానీ ఇదంతా ఒకప్పటి మాట ఇప్పుడు పల్లె, పట్నం తేడా లేదు. ఎక్కడా అప్పు పుట్టడం లేదు. చేబదులూ అందడం లేదు. అవసరానికి డబ్బు సర్దుబాటు కానీ పరిస్థితుల్లో పేద, మధ్య తరగతి కుటుంబాల ఇబ్బందులు వర్ణనాతీతం ఎవరిని కదిలించినా డబ్బు సమస్య కనిపిస్తోంది. గతంలో డబ్బులు అవసరం ఉందంటే ఎవరో ఒకరు సర్దుబాటు చేసేవారు. బంధువులు, స్నేహితులు చేబదులు ఇచ్చేవారు లేదంటే అప్పు అయినా పుట్టేది. వాటితో అవసరాలు తీర్చుకొని, డబ్బులు సర్దుబాటు కాగానే తిరిగి చెల్లించేవారు. ఫైనాన్స్ నిర్వాహకులు, వడ్డీ వ్యాపారులు, నమ్మకం ఉన్నవారికి అప్పులు ఇచ్చేవారు. అయితే ఇచ్చిన అప్పులు తిరిగి తీసుకునేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. దీనికి తోడు మార్కెట్ లేకపోవడం, అప్పు తిరిగి చెల్లించేందుకు జాప్యం నెలకొనడంతో అప్పు పుట్టడం లేదమోనని వ్యాపారవేత్తలు పేర్కొంటున్నారు.

(ఉమ్మడి మెదక్ బ్యూరో-సిరి న్యూస్)

వివరాలు 3లో



4

# చెరువు కట్టలకు పగుళ్లు!

జాడలేని మరమ్మతులు

- గుమ్మడిదల ఎర్ర చెరువు కట్టపై పగుళ్లు
- వానాకాలంలో చెరువులకు ప్రమాదం
- మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్న ఆయకట్టు రైతులు


చెరువుల కట్టలు పగుళ్ళు పడుతున్నాయి.. కట్టలు కుంగిపోతున్నాయి.. భారీ వర్షాలు కురిస్తే చెరువుల పరిస్థితి ఏమిటోనని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.. వర్షాకాల సీజన్ ప్రారంభమైనది. చెరువుల కట్టల మరమ్మత్తులు పరిశీలించాల్సిన సమయం వచ్చింది. ప్రతి చెరువు కట్ట తూములను పరిశీలించకపోతే పడిన వర్షానికి నీరు నిల్వ ఉండలేక పంట సాగు ప్రశ్నార్థకంగా మారుతుంది. చెరువు కట్టలు మరమ్మత్తులు చేపట్టితే ఖరీఫ్ సీజన్ సాగుకు ఉపయోగపడుతుంది. నీరు నిల్వ ఉండే విధంగా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.

(గుమ్మడిదల-సిరిన్యూస్)

## కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

- మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ కమిటీలో అన్నివర్గాలకు పెద్దపీట
- ముఖ్యమంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపిన నీలం మధు ముదిరాజ్

10





## రియల్ హీరో నాన్న!

మరిచిపోలేని జ్ఞాపకం నాన్నే..

- భారాన్ని మనసులో దాచుకొని.. బతుకును పంచే వీరుడు
- నేడు ఫాదర్స్ డే సందర్భంగా సిరి ప్రత్యేక కథనం

(గుమ్మడిదల-సిరిన్యూస్)

5

## బాధ్యతగా విధులు నిర్వర్తిస్తా

- ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు అందించడమే లక్ష్యం
- సిద్దిపేట జిల్లా నూతన కలెక్టర్ హైమావతి

8





## నా కాళ్లు మొక్కండి!

- రైతులతో కాళ్ళు మొక్కించుకున్న జీవిక కంపెనీ జీఎం
- దారి మూసివేయవద్దని వేడుకున్నా కనికరించని వైనం
- ఆందోళనకు దిగిన అనంతసాగర్ రైతులు
- జీఎం తీరుపై సర్వత్రా విమర్శలు

2

# నా కాళ్లు మొక్కండి

- రైతులతో కాళ్ళు మొక్కించుకున్న జీవిక కంపెనీ జీఎం
- దారి మూసివేయవద్దని వేడుకున్నా కనికరించని వైనం
- ఆందోళనకు దిగిన అనంతసాగర్ రైతులు
- జీఎం తీరుపై సర్వత్రా విమర్శలు





**చేగుంట, జూన్ 14(సిరిన్యూస్):** కాళ్ళు మొక్కుతాం..మాకు అన్యాయం చేయవద్దు...మా పొలాలకు వెళ్ళే దారిని మూసివేయవద్దు...ఎన్నో ఏళ్ళుగా ఈ దారిగుండానే మా పొలాలకు వెళ్తున్నాం...మాకు ఇబ్బంది కలిగించొద్దంటూ రైతులు ఎంత మొత్తుకున్నా కనికరించకుండా...రైతుల చేత కాళ్ళు మొక్కించుకున్న సంఘటన చేగుంట మండలం అనంతసాగర్ శివారులోని జీవిక ఫ్యాక్టరీ ముందు శనివారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే..సుమారు 50 ఏళ్ళుగా అనంతసాగర్ రైతులు జీవిక ఫ్యాక్టరీని అనుకొని ఉన్న రహదారి గుండా పొలాలకు వెళ్తుండేవారు. అయితే ఈ రహదారి ఓ పట్టాదారునికి చెందినది కావడంతో కంపెనీ యాజమాన్యం ఆ స్థలాన్ని కొనుగోలు చేసింది. దీంతో కంపెనీ రహదారిని మూసివేస్తూ ప్రహారీగోడ నిర్మాణానికి పూనుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న రైతులు అక్కడికి చేరుకొని తమకు దారి లేకుండా చేయవద్దని, 50 ఏళ్ళుగా ఇదే దారిగుండా వెళ్తున్నామని కంపెనీ జీఎం అశోకవర్మను బతిమిలాడారు. దీంతో జీఎం ఇష్టారీతిగా మాట్లాడుతూ ససేమిరా అనడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ మీ కాళ్ళు మొక్కుతాం..సారూ...దారి వదలండి అంటూ వేడుకున్నారు. దీంతో జీఎం రైతులను చులకనగా భావించి నా కాళ్ళు మొక్కండి అంటూ డిమాండ్ చేయడంతో చేసేది లేక రైతులు జీఎం అశోకవర్మ కాళ్ళు మొక్కారు.

అయినా జీఎం కనికరించక పోవడంతో రైతులు చేసేది లేక రోడ్డుపై రాస్తారోకో చేపట్టారు. దీంతో ట్రాఫిక్ జామ్ కావడంతో విషయం తెలుసుకున్న చేగుంట ఎస్.ఐ చైతన్యకుమార్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని రైతులకు నచ్చజెప్పారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ దశాబ్దాలుగా తమ పొలాలకు ఇదే దారిగుండా వెళ్ళేవారమని, కంపెనీ ఈ స్థలాన్ని కొనుగోలు చేసి తమకు ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నట్లు తెలిపారు. కంపెనీ పక్కనే ప్రభుత్వ స్థలంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తే కంపెనీ ఆ స్థలాన్ని ఆధీనంలోకి తీసుకొని మరోచోట ఏర్పాటు చేసిందని రైతులు ఆరోపించారు. జిల్లా కలెక్టర్ స్పందించి తమను ఆదుకోవాలని రైతులు కోరారు. యాజమాన్యంతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని ఎస్ఐ హామీనివ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు బక్క నర్సింలు, ముత్యాలు, పుల్లబోయిన భూపాల్, బండి నరసింహులు, గంగులు, నర్సింలు పాల్గొన్నారు.








# మను చౌదరి సేవలు భేష్..

- ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర
- మల్కాజిగిరికి బదిలీపై వెళ్తున్న మనుచౌదరికి వీడ్కోలు పలికిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణ

**సిద్దిపేట , జూన్ 14 (సిరి న్యూస్) :** ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముఖ్య భూమికను పోషిస్తూ, జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ మను చౌదరి పాత్ర మరువలేనిదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజలు హరికృష్ణ అన్నారు. శనివారం సిద్దిపేట నుండి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కు బదిలీ పై వెళ్తున్న జిల్లా కలెక్టర్ మను చౌదరిని ఆయన శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలను కలెక్టర్ అందరికీ చేరువయ్యేలా గ్రామస్థాయి నుండి ఎప్పటికప్పుడు అధికారులను అలర్ట్ చేస్తూ, విధులు నిర్వహించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు బొమ్మల యాదగిరి, రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకులు కలీముద్దీన్ అహ్మద్, డిసిసి మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, డీసీసీ కార్యదర్శి షాబుద్దీన్,మేరుగు రాజు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాహబ్, ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రషద్,అతిఫ్,కవిత,సన, రజని,తదితరులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో పనిచేసిన వారికి కచ్చితంగా పదవి

- పార్టీలో ఎవరు కష్ట పడుతున్నరో అన్ని వివరాలు తెప్పించుకుంటున్నా
- పట్టణ అధ్యక్షులు ఇమామ్ తో ముఖ్యమంత్రి

**సిద్దిపేట జిల్లా, జూన్ 14 (సిరి న్యూస్) :** పార్టీ కోసం కష్టపడ్డ వారికి కచ్చితంగా పదవులు ఉంటాయని.. ఎవరెవరు పార్టీ కోసం కష్టపడుతున్నరో అన్ని వివరాలు తెప్పించుకుంటున్నానని తనతో అన్నట్లు సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ తెలిపారు. శనివారం ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అతు ఇమామ్ అధైర్య పడకు..నీకు అండగా నేను, కాంగ్రెస్ పార్టీ ఉంటుందని హామీ ఇచ్చినట్లు తెలిపారు. సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలని,అందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పని చేయాలని.. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా చేసుకొని ప్రతి కార్యకర్త కృషి చేయాలని, మొదటినుంచి పార్టీని నమ్ముకుని ఉన్న వారికే మొదటి ప్రియారిటీగా పదవులు కట్టబెడతామని హామీ ఇచ్చారని తెలిపారు.




# అప్పు పుట్టేదెట్లా?



నమ్మకానికి పుట్టినిల్లు పల్లెలు.. పల్లెలు ఎంత స్వచ్ఛమైనదో పల్లె మనుషులు అంతే స్వచ్ఛమైనవారు.. ఒక వంద రూపాయలు అప్పు తీసుకుంటే ఇచ్చిన వ్యక్తి కంటే తీసుకున్న వ్యక్తికే చెల్లించాలనే ఆరాటం ఉండేది... లక్షల రూపాయలు కాగితాలు లేకుండా ఒక్క మాటతో చేతులు మారేవి.. కానీ ఇదంతా ఒకప్పటి మాట ఇప్పుడు పల్లె, పట్నం తేడా లేదు. ఎక్కడా అప్పు పుట్టడం లేదు. చేబదులూ అందడం లేదు. అవసరానికి డబ్బు సర్దుబాటు కానీ పరిస్థితుల్లో పేద, మధ్య తరగతి కుటుంబాల ఇబ్బందులు వర్ణణాతీతం ఎవరిని కదిలించినా డబ్బు సమస్య కనిపిస్తోంది. గతంలో డబ్బులు అవసరం ఉందంటే ఎవరో ఒకరు సర్దుబాటు చేసేవారు. బందువులు, స్నేహితులు చేబదులు ఇచ్చేవారు లేదంటే అప్పు అయినా పుట్టేది. వాటితో అవసరాలు తీర్చుకొని, డబ్బులు సర్దుబాటు కాగానే తిరిగి చెల్లించేవారు. ఫైనాన్స్ నిర్వాహకులు, వడ్డీ వ్యాపారులు, నమ్మకం ఉన్నవారికి అప్పులు ఇచ్చేవారు. అయితే ఇచ్చిన అప్పులు తిరిగి తీసుకునేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. దీనికి తోడు మార్కెట్ లేకపోవడం, అప్పు తిరిగి చెల్లించేందుకు జాప్యం నెలకొనడంతో అప్పు పుట్టడం లేదమోనని వ్యాపారవేత్తలు పేర్కొంటున్నారు.

(ఉమ్మడి మెదక్ బ్యూరో-సిరి న్యూస్)

- వ్యవసాయ సాగుకు పెట్టుబడుల కాలం
- కరోనా తర్వాత మారిన ఆర్థిక పరిస్థితులు
- అప్పులకు వడ్డీలు చెల్లించలేక అవస్థలు
- చతికిల పడ్డ వడ్డీ వ్యాపారం
- డబ్బు కావాలంటే తాకట్టే ఆధారం...
- ఆర్థిక మాంద్యంలో మార్కెట్
- సామాన్యునికి తప్పని తిప్పలు



### – వ్యవసాయ సాగుకు పెట్టుబడుల కాలం

ఆరుగాలం సాగులో శ్రమించే రైతుల పరిస్థితి మరింత వారుణంగా మారింది. సాగుకు పెట్టుబడులు పెరగడం, దిగుబడులు తగ్గి కష్టానికి తగిన ఫలితం రాక తీవ్ర నిరాశలో రైతులు ఉన్నారు. స్వయం ఉపాధి కులవృత్తులను నమ్ముకుని, చిరువ్యాపారులు కుటుంబాలు సాకుతున్న వారంతా వ్యాపారాల్లో పోటీ పెరిగి ఆదాయం తగ్గడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంటి అద్దె, ఇతర అవసరాలు తీర్చుకోవడం పెను భారంగా మారింది. రోజు వారి కూలీల పరిస్థితి ఎంత కష్టించినా పొట్టకు బట్టకు అన్నట్లు ఉండటంతో పిల్లల చదువులు, పెళ్లిళ్లకు ఇలా ప్రతీ పనికి అప్పులు చేయాల్సిన పరిస్థితి దాపురించింది.

### – కరోనా తర్వాత మారిన పరిస్థితులు..

దేశ వ్యాప్తంగా కరోనా మహమ్మారి వ్యాప్తి చెందిన తరువాత కేంద్రం లాక్డౌన్ విధించిన తరవాత అందరి తలరాతలు తలకిందులయ్యాయి. కోట్ల రూపాయల ఆదాయ మార్గాలు ఒక్కసారిగా నిలిచిపోవడం, దాచుకున్న కొన్ని డబ్బులను పొదుపుగా ఖర్చు చేయడం, స్థిర చర ఆస్తులు అమ్మకాలు, పడిపోవడంతో మార్కెట్లో అప్పులు ఇచ్చే పరిస్థితి ఒక్కసారిగా ఆగిపోయింది. అప్పటికే అప్పులు తీసుకున్న వారు తిరిగి ఇవ్వకపోవడం, అనారోగ్యాలతో చాలా మంది చనిపోవడం ఆసుపత్రుల పాలవడంతో ఇచ్చిన వారు డబ్బులు వసూలు చేసుకునే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో ఇకపై ఎవరికి అప్పు ఇవ్వకూడదని అంతగా ఒక్కసారిగా వడ్డీ వ్యాపారాలు నిలిచిపోయాయి, భూములు కొనుగోలు చేసినా ఇటీవల కాలంలో రియల్ ఎస్టేట్ సైతం కుప్పకూడంతో అవసరానికి డబ్బులు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో మార్కెట్ అంతా ఆర్థిక మాంద్యంతో కొట్టుమిట్టాడుతోంది.

### – అప్పులకు వడ్డీలు చెల్లించలేక అవస్థలు

భూ క్రయవిక్రయాలతో ఎక్కువ లాభాలు గడించవచ్చన్న సమ్మకంతో సామాన్యులు అధిక వడ్డీకి అప్పులు తెచ్చి మరీ భూములు కొన్నారు. రియల్ ఎస్టేట్ రంగం బాగా నడుస్తుందని, శ్రమ లేకుండా త్వరగా ధనవంతులు కావచ్చన్న ఆలోచనతో అప్పులు చేసి అడ్డగోలుగా భూములు కొనిపెట్టుకున్నారు. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారం కుప్పకూలింది. రెండేళ్లుగా సరిగ్గా వ్యాపారంలో వృద్ధి లేకపోగా, కొనుగోళ్లు నిలిచి వారి ఆర్థిక పరిస్థితి ఆందోళకరంగా మారింది. అప్పులిచ్చిన వారి వేదింపులతో వారి పరిస్థితి మునిగిపోయే నాచాలా మారింది. కోట్లు పెట్టి ఇళ్ల నిర్మాణాలు చేస్తే అవి ప్రస్తుతం విక్రయం కాక అప్పులకు వడ్డీలు చెల్లించలేక అవస్థలు పడుతున్నారు.

### – చతికిల పడ్డ వడ్డీ వ్యాపారం

అప్పు తీసుకున్న వారు సకాలంలో చెల్లించకపోవడంతో వడ్డీ వ్యాపారం పూర్తిగా చతికిలపడింది. వడ్డీ వ్యాపారానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకపోవడం, డబ్బుల కోసం నిలదీసే పరిస్థితి లేకపోవడంతో వడ్డీ వ్యాపారులు ఎక్కువ శాతం దెబ్బతిన్నారు. పోలీసులు అప్పు ఇచ్చిన వారిని ఇబ్బందుల పాలు చేసిన ఘటనలతో వడ్డీ వ్యాపారులు ఆ వ్యాపారాలను వదిలేశారు. ఇచ్చిన డబ్బులు రాక వడ్డీ వ్యాపారులు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. దీంతో వడ్డీ వ్యాపారం పరిస్థితి కూడా అధ్వాన స్థితికి చేరింది. దీంతో కొందరి తీరు నిజాయితీపరులకు కూడా అప్పుపుట్టని పరిస్థితి తీసుకువచ్చింది. ఇదిలా ఉండగా అప్పు ఇచ్చి, పుచ్చుకునే సమయంలో మధ్యవర్తులుగా ఉన్న వారి పరిస్థితి మరింత దారుణంగా మారింది. ఇద్దరి మధ్య నలిగిపోతున్నారు. అవసరం మేరకు తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో స్నేహితులు, బంధువుల మధ్య గొడవలు దారితీస్తున్నాయి. అవి కాస్తా బంధాలు తెగిపోయేలా చేస్తున్నాయి.





### అత్యవసరంగా డబ్బు కావాలంటే తాకట్టే ఆధారం...

ఒకప్పుడు మాట మీద డబ్బులు వడ్డీకి ఇచ్చేవారు. బ్యాండ్ పేవర్లో, ఇతరత్రా కాగితాల మీదనే నమ్మకంతో వడ్డీ వ్యాపారం కొనసాగేది. ఇప్పుడు మార్కెట్ పరిస్థితులు, కొందరు తీరు సరిగా లేకపోవడంతో వ్యాపారులు జాగ్రత్తలు తీసుకుంటు న్నారు. అప్పు ఇవ్వాలంటే ప్లాట్, ధూములు, బంగారం తాకట్టు పెడితే గాని అప్పు పుట్టడం లేదు. అప్పు ఇచ్చే వారి పేరు మీద భూమి, ప్లాట్ రిని స్ట్రేషన్ చేయించుడు, బ్యాంకుల్లో బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టడం ద్వారానో అప్పులు తీసుకుంటున్నారు. తాకట్టు లేనిదే అప్పు దొరకని పరిస్థితి, బ్యాంకుల్లో ప్రతి రోజూ గోల్డ్ లోన్ కోసం వందల మంది వరకు అప్పులు తీసుకుంటున్నట్లు బ్యాంకు అధికారులు తెలుపుతున్నారు.

# చెరువు కట్టలకు పగుళ్లు!

## జాడలేని మరమ్మతులు

- గుమ్మడిదల ఎర్ర చెరువు కట్టపై పగుళ్లు
- వానాకాలంలో చెరువులకు ప్రమాదం
- మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్న ఆయకట్టు రైతులు



**చెరువుల కట్టలు పగుళ్ళు పడుతున్నాయి.. కట్టలు కుంగిపోతున్నాయి.. భారీ వర్షాలు కురిస్తే చెరువుల పరిస్థితి ఏమిటోనని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.. వర్షాకాల సీజన్ ప్రారంభమైనది. చెరువుల కట్టల మరమ్మత్తులు పరిశీలించాల్సిన సమయం వచ్చింది. ప్రతి చెరువు కట్ట తూములను పరిశీలించకపోతే పడిన వర్షానికి నీరు నిల్వ ఉండలేక పంట సాగు ప్రశ్నార్థకంగా మారుతుంది. చెరువు కట్టలు మరమ్మత్తులు చేపట్టితే ఖరీఫ్ సీజన్ సాగుకు ఉపయోగపడుతుంది. నీరు నిల్వ ఉండే విధంగా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.**

(గుమ్మడిదల-సిరిన్యూస్)

వర్షాకాలపు సీజన్ ప్రారంభమయ్యే సమయంలో ప్రతి చెరువులు, కుంటలు, కట్టు కాలువలు, తూములతో పాటు కట్టల పరిస్థితిని పరిశీలించవలసిన అవసరం ఉంది. వర్షాలు పడిన సమయంలో నీరు నిండితే ఉంటాయా పోతాయా అనే పరిస్థితిని సమీక్షించి పరిష్కార మార్గం చూపాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. మండల కేంద్రమైన, పురపాలక సంఘం గుమ్మడిదలలోని ఎర్ర చెరువు కట్ట పగుళ్ళతో దర్శనమిస్తుంది. గతంలో ఎర్ర చెరువు కట్టను భారీ స్థాయిలో పెంచి మట్టితో కట్టను పోయడం జరిగింది. కానీ చెరువు కట్టకు అక్కడక్కడ భారీ పగుళ్లు రావడంతో పాటు కొంత ప్రాంతం మట్టి పంట పొలాలలోకి కొట్టుకపోయింది. అదేవిధంగా మండలంలో ఉన్న చెరువులను పరిశీలించి వర్షాకాల సీజన్లో ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండాలని తగు చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

### కట్టు కాలువల అడ్రస్ ఎక్కడ ?

చెరువులలో నీరు సమృద్ధిగా చేరాలంటే ముఖ్యంగా కట్టు కాలువలే. అసలు కట్టు కాలువలే అడ్రస్ లేకుండా పోయాయి. మండలంలో కట్టు కాలువల పరిస్థితి దయనీయంగా ఉంది. ఏ కట్టు కాలువ ఎక్కడుందో ఎవరికి తెలియని పరిస్థితి ఏర్పడింది. కొన్ని పరిశ్రమలు కాలువలను ఆక్రమించి సీసీ రోడ్డు వేయడం, కొన్ని కాలువలు ఎక్కడున్నాయో తెలియని పరిస్థితి కనిపిస్తున్నాయి. ప్రస్తుతం అధికారులు తగు చర్యలు తీసుకొని కట్టు కాలువల మరమ్మత్తులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.



### కట్ట వెడల్పుతో సాగు ప్రశ్నార్థకం...

ఎర్ర చెరువు కట్ట స్థాయిని పెంచి మట్టి పోయడం వల్ల చెరువు కట్ట వెనుక భాగంలో ఉన్న ఆయకట్టు సాగు ప్రశ్నార్థకంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా పంట సాగు చేయడం ఇబ్బందికరంగా ఉందని రైతులు తెలిపారు. కట్ట స్థాయి పెంచడంతో చెరువులో అధిక మొత్తంలో నీరు నిలువ ఉండడం వల్ల కట్ట కింద నుంచి ఊటల రూపంలో నీరు బయటకు వచ్చి కాలంతో సంబంధం లేకుండా పంట పొలాలలో నీరు నిల్వ ఉండిపోతున్నాయి. పంట సాగుకు దుక్కులు చేపట్టాలంటే మోకాళ్ళ లోతు దిగబడిపోతుందని పంట సాగు చేసినా కోత సమయంలో కూడా ఇబ్బందికరంగా ఉంటుందని రైతులు తెలిపారు.



### గత నాలుగు సంవత్సరాలుగా సాగు లేదు..

### మద్దెటి మల్లేష్ యాదవ్, రైతు



నాలుగు సంవత్సరాలుగా తమ పంట పొలం సాగు చేయడం వదిలేశాను. ఎర్ర చెరువు కట్ట పెంచడం మూలాన పొలంలో నీటి శాతం పెరగడం వల్ల తన బోరు గుంతలో నుండి నీరు బయటకు వస్తుంది. పొలం సాగు చేయడమే వదిలేసుకున్నాం. అధికారులు తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలి.








# రియల్ హీరో నాన్న!

- మరిచిపోలేని జ్ఞాపకం నాన్నే..
- భారాన్ని మనసులో దాచుకొని.. బతుకును పంచే వీరుడు
- నేడు ఫాదర్స్ డే సందర్భంగా సిరి ప్రత్యేక కథనం

**మన జీవితానికి మనమే హీరో..మనకి ఈరోజు అన్నీ ఉన్నాయి.. చదువుంది, డబ్బుంది, పేరుంది, ఆస్తి వుంది.. వాటి నుంచి వచ్చే ఆనందముంది. అవన్నీ మనకి ఇచ్చి మనల్ని హీరోగా చేసి.. మన ఎదుగుద లను, ఆనందాన్ని చూస్తూ.. చిన్న చిరునవ్వు నవ్వుతూ ఒక మూల నిల్చుని ఉండిపోయారు మనల్ని హీరోలు గా చేసిన నిజమైన హీరో అయిన నాన్న.. అమ్మ నీడలో.. నాన్న పడిన కష్టం కనపడదు మనకి.. అయినా ఆయన కష్టం చూడాలని, ఆయన పడినన్ని కష్టాలు మనల్ని కుడా పడమనా నాన్న తలచెదీ.. మన ఆనందమేగ ఆయన ఆనందం___ కానీ మనమెప్పుదు ఆయన్ని గుర్తించం, ఆయన్ని గౌరవించం___ అవును నాన్న ఎందుకో వెనుకబడ్డాడు___అయినప్పటికీ మనందరికి నాన్న ఎప్పుడు రియల్ హీరోనే...ఫాదర్స్ దే సందర్భంగా సిరి అందిస్తున్న ప్రత్యేక కథనం..**

(గుమ్మడిదల-సిరిన్యూస్)

కనపడే కష్టం అమ్మ చేస్తుంది..కనపడనివ్వని శ్రమ నాన్న చేస్తాడు. చూపులకు చిక్కే ప్రేమ అమ్మది. గుండెల్లో దాగిఉండే మమకారం నాన్నది. నాన్న అంటే బాధ్యత.. నవ మాసాలు మోసి కన్న అమ్మ రుణం తీర్చుకోలేనిది. అదే విధంగా, మనం జీవితంలో ఎదిగేవరకూ తోడుండే నాన్న కూడా అంతే గొప్పవారు. అందుకోసమే ఆయనకంటూ ఓ రోజుని అంకితం చేస్తూ ఫాదర్స్ డే సెలబ్రేట్ చేసు కుంటున్నాం.

## ఎందుకు జరుపుకోవాలి..

జీవితంలో ఎంతో ముఖ్య వ్యక్తుల్లో మొదట అమ్మ, తర్వాత నాన్నే.. నాన్న అంటే గౌరవం, బాధ్యత, ఎనలేని ప్రేమ. మనల్ని ప్రేమిస్తూనే మన ఎదుగుదల కోసం లేని కోపాన్ని ప్రదర్శిస్తాడు. ఎన్ని జన్మలెత్తినా తండ్రి రుణం తీర్చుకోలేం. ఎన్ని కష్టాలొచ్చినా, నష్టాలొచ్చినా జీవన ప్రయాణాన్ని సాగిస్తూ తన పిల్లల కోసం సర్వస్వాన్ని త్యాగం చేస్తూ బయటి బాధలన్నింటిని ఇంట్లో కనిపించకుండా చేస్తూ ఓ రకంగా హుందాగా, గంభీరంగా ఉంటూనే ఒక్కడే బతుకు భారాన్ని అనుభవిస్తాడు. ఇప్పటికీ చాలా మంది నాన్నని చూసి ఆయన ఎదురుగా నిలబడి ఏ మాట చెప్పలేరు. ఎందుకంటే ఆయనని ఎదరిం చడం తప్పని మనకి తెలుసు కాబట్టి.. ఆయన చేసేది తప్పు కాదు కాబట్టి.. మరి అలాంటి నాన్న లందరికీ హ్యాపీ ఫాదర్స్ డే.



## తండ్రి జ్ఞాపకార్థం కుర్చీల బహుకరణ... కాళ్ళకంటి రవీందర్ రెడ్డి

తన తండ్రి కాళ్ళకంటి వెంకట్రాంరెడ్డి, తల్లి హంసమ్మ జ్ఞాపకార్థం గ్రామంలోని ప్రధాన దేవాలయాల వద్ద సిమెంట్ కుర్చీలనుఆయన కుమారుడు కాళ్ళకంటి రవీందర్‌రెడ్డి బహుకరించారు. ప్రస్తుతం ప్రధాన కూడలిల వద్ద ఏర్పాటు చేసిన సిమెంట్ కుర్చీలలో నిత్యం వృద్ధులు కూర్చుంటు న్నారు. ఆలయాల వద్ద భక్తులు సేద తీర్చుకుంటున్నారు. ప్రాథమిక పాఠశాలలో తన తండ్రి జ్ఞాపకార్థం క్రీడ ప్రాంగణం వద్ద సిమెంట్ కూర్చీలను ఏర్పాటు చేయడంతో వాటిపై కూర్చొని చాలామంది విశ్రాంతి తీసుకుంటున్నారు.






## నాన్న అడుగుజాడల్లో నడుస్తున్నాం.. మద్దేటి మల్లేశ్ యాదవ్, గుమ్మడిదల

గుమ్మడిదల పురపాలక సంఘంలోని మద్దెటి చిన్న కిష్టయ్య కుమారుడు మద్దెటి మల్లేష్ యాదవ్ తన ముగ్గురి కొడుకులతో ఉమ్మడి కుటుంబంగానే కొనసా గుతుంది. ఆయన ఒక ప్రభుత్వ ఉద్యోగం చేసి పదవి విరమణ పొందినప్పటికీ తన కుమారులు ముగురిలో ఇద్దరి వివాహం జరిపి ఉమ్మడి కుటుంబంలోనే కొనసా గుతున్నారు. తండ్రి ప్రోత్సాహం వల్ల తాము ఉమ్మడి కుటుంబంలో కొనసాగుతూ తన పిల్లలను చదివించి ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నామని మల్లేష్ యాదవ్ తెలిపారు. మా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మా కుటుంబంలో మంచి చెడులు, ఏ సమస్య ఉన్నా కుటుంబ సభ్యులం చర్చించుకున్న తర్వాతనే పరిష్కార మార్గం చూసుకుంటాం. మా తండ్రి చెప్పిన మాటలోనే ఇప్పటికీ కొనసాగుతున్నామని మద్దెటి రాజేశ్వర్ యాదవ్ తెలిపారు. తండ్రి పాత్రను పోషిస్తూ తన తమ్ముడు మద్దెటి బాల్ రాజ్ యాదవ్ సైతం ఆయన నీడలోనే ముందుకు పోతున్నాడు.

# బీఆర్ఎస్ నుండి బీజేపీలోకి చేరికలు



- మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో భారీచేరికలు

**శివంపేట్ జూన్ 14 (సిరి న్యూస్) :** శివ్వంపేట మండల కేంద్రంలోని పెద్దగొట్టిముక్కల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల అధ్యక్షులు పెద్దపులి రవి, యువ నాయకులు అశోక్ సాదుల, జిల్లా నాయకులు ఎరుకల భిక్షపతి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ సమక్షంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు చేతుల మీదుగా కండువా వేసుకుని బిజెపి పార్టీలోకి మామిడి నర్సారెడ్డి ,కురుమ నర్సింలు , అయ్యగారి షాదుల్లా , పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ , రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు, మాజీ సర్పంచులు కాశ ఆంజనేయులు చారి, బానోత్ గోప్యా నాయక్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ , ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ , సీనియర్ నాయకులు పెద్ద రమేష్ గౌడ్ , నారాయణ రెడ్డి , నర్సాపూర్ కౌన్సిలర్ సంఘసాని సురేష్ , ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గుండం శంకర్ , అంజి గౌడ్, జిల్లా ఎస్టి మోర్చా రాములు నాయక్, మాజీ సర్పంచ్ రాజేందర్ శివంపేట మండల నాయకులు సుదర్శన్ , వినోద్ , శ్రీనివాస్ గౌడ్ , రాజి రెడ్డి , సీనియర్ నాయకులు సంజీవులు , దుబ్బ శేఖర్ , మండల యువమోర్చా అధ్యక్షులు భాస్కర్ మండల ఎస్టీ మోర్చా అధ్యక్షులు భాస్కర్ నాయక్ ,విట్టల్ , సుధాకర్, రత్నాకర్, సికిందర్, నాగరాజు, భీమ్ రావు, రమేష్, ప్రభు, బాల మల్లేష్, శివశంకర్, మల్లేష్, ఓంకార్, వర్షిత్ గౌడ్, నరసయ్య, ప్రవీణ్, గిరీష్ మరియు రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా నాయకులు,వివిధ మండలాల అధ్యక్షులు, వివిధ మోర్చా అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శిలు బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బొట్టు నీరు రాలితే ఒట్టు

- మరమ్మతులు లేని చేతిపంపులు



**గుమ్మడిదల జూన్ 14 (సిరి న్యూస్) :**చేతిపంపులలో బొట్టు నీరు రాలితే ఒట్టు. చేతిపంపులు మరమత్తులు చేపట్టకపోవడం వలన వృధాగా ఉండిపోతున్నాయి. గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ బస్టాండ్ వద్ద చెట్ల పొదల మధ్య చేతిపంపు చెడిపోయి ఉంది. మరమ్మత్తులు చేసే వారే కరువైనారు. ఎంతోమంది బాటసారులకు వాహన డ్రైవర్లకు తాగునీరు అందించడంతోపాటు వంట చేసుకునేందుకు అవకాశం కల్పించింది ఆ బోరు. ప్రస్తుతం చెడిపోవడంతో పట్టించుకునే వారే కరువైనారు. ఈ బోరు అక్కడ ఉన్నదన్న విషయము మంబాపూర్ గ్రామపంచాయతీ అధికారులకు గుర్తుందో లేదో తెలుసుకొని మరమ్మత్తులు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు.



## దంపింగ్ యాడ్ సమస్య

# ఎన్ని రోజులు మహాప్రభో

- నల్లవల్లిలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

**గుమ్మడిదల జూన్ 14 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి ప్యారా నగర్ గ్రామాల సరిహద్దులలో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ నిర్మాణం సమస్య ఎన్ని రోజులు మహాప్రభో అంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 130 రోజులుగా నల్లవల్లి గ్రామంలో గ్రామస్తులందరి సమక్షంలో డంపింగ్ యాడ్ కు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. ఇన్ని రోజులుగా వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తున్న మాపై కనికరం ఎందుకు చూపడం లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై అధికారులు, ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని డంపింగ్ యార్డ్ ఎత్తివేయడానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

# రాజీయే రాజ మార్గం

- ఏడు సంవత్సరాల పోలీస్ కేసు పరిష్కారం
- కోపతాపాలు మర్చిపోయి ఇరువర్గాలు రాజీ కుదుర్చుకోవడమే ఉత్తమం
- ఎం. హేమలత,జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్

**నర్సాపూర్ మే 14, (సిరీ న్యూస్) :** జాతీయ లోక్ అదాలత్ పురస్కరించుకొని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల ప్రకారం, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో నర్సాపూర్ కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ మరియు న్యాయమూర్తి ఎం. హేమలత. మాట్లాడుతూ నర్సాపూర్ కోర్టు పరిధిలో ఉన్నటువంటి సిసి నెంబర్:09/2019 పోలీస్ కేసును బాధితుడు తలారి విట్టల్ నిందితులు కంచనపల్లి పోచయ్య, శ్రీకాంత్, పోచమ్మ, మధ్య రాజీ కుదుర్చుకుని జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించబడిందని అన్నారు. అనంతరం జాతీయా లోక్ ఆదాలత్ పురస్కరించుకొని న్యాయమూర్తి మాట్లాడుతూ కక్షదారులు గ్రామీణ ప్రాంతాల్లో క్షణికావేశంలో ఇరువర్గాలు తగదా పడి కోపతాపాలు పెంచుకొని పరస్పరం కేసులు నమోదు చేయించుకొని కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని డబ్బును వృధా చేసుకోవడం కంటే రాజీ చేయదగ్గ కేసులలో ఇరు వర్గాలు జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకొని ప్రేమానురాగాలతో కలిసిమెలిసి ఉండాలని అన్నారు. నర్సాపూర్ కోర్టులో చాలా రోజులుగా కొనసాగుతున్న పోలీస్ కేసును జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరిస్తూ, బ్యాంకు పి.ఎల్.సి. ల ద్వారావివిధ బ్యాంకులలో మొండి బకాయిలను కూడా పరిష్కరించడం జరిగింది ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. రాఘువేందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్. పి.సుధాకర్, ప్రభుత్వ సహాయ న్యాయవాది. నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి. శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి, నర్సాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ లింగం, లోక్ అదాలత్ న్యాయవాది, లీగల్ సర్వీస్ న్యాయవాది, న్యాయవాదులు, లీగల్ సర్వీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, కోర్టు పోలీస్ కానిస్టేబుల్స్, కక్షిదారులు పాల్గొనడం జరిగింది.




# రోడ్డుప్రమాదంలో మహిళ మృతి



**పటాన్ చెరువు, జూన్ 14 (సిరి న్యూస్) :** పటాన్ చెరువుసంగారెడ్డి జాతీయ రహదారి ముత్తంగి అండర్ బ్రిడ్జి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కిష్టారెడ్డి పేటకు చెందిన శ్రావణి (35) తన భర్త పవన్, పిల్లలతో షాపింగ్ కోసం స్కూటీపై వెళ్తుండగా వెనకనుంచి ఓ ప్రైవేటు బస్సు ఢీకొట్టడంతో శ్రావణి అక్కడికక్కడే మృతిచెందింది. భర్త, పిల్లలను ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఈనెల 17న రౌండ్ టేబుల్ సమావేశం



- బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలి
- రిజర్వేషన్ కల్పిస్తే ఎవరు అడ్డస్తారో చెప్పాలి

**మెదక్ టౌన్ జూన్ 14 (సిరి న్యూస్) :** యునైటెడ్ పూలే ఫ్రంట్, జాగృతి ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని స్థానిక ఐబి లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొట్టాల యాదగిరి ముదిరాజ్ తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ఈనెల 17న హెచ్ కన్వెన్షన్ హాల్ లో ఉమ్మడి మెదక్ జిల్లా బీసీ నాయకులు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలల్లో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలన్నారు. శాసనమండలి, శాసనసభలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించారని రాష్ట్రపతి ఆమోదం కోసం బిల్లు పెండింగ్ లో ఉందన్నారు. రాష్ట్రపతి ఆమోదించే వరకు ప్రత్యేక జీవో తీసుకువచ్చి బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలన్నారు. అఖిలపక్షాన్ని ప్రధానమంత్రి దగ్గరికి తీసుకెళ్తానని, ఇప్పటివరకు సీఎం తీసుకెళ్లలేదని గుర్తు చేశారు.గతంలో ఇందిరాపార్కు వద్ద రాష్ట్ర బీసీ సంఘాల, జాగృతి అధ్యక్షురాలు కవిత ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ కోసం ఎన్నో పోరాటాలు చేసామని తెలిపారు. మెదక్ లో నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశానికి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ కుల సంఘ నాయకులు, బీసీలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు రమేష్ గౌడ్, యునైటెడ్ పూలే ఫ్రంట్ కో కన్వీనర్ విజయేందర్ సాగర్, సభ్యులు చిన్నం నరసింహ, సదానందం, ముదిరాజ్ సంఘ జిల్లా అధ్యక్షుడు గోపాల కృష్ణ, సభ్యులు అంకం కృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పట్టణంలో సీడీఎంఏ అసిస్టెంట్ డైరెక్టర్ పర్యటన

- మున్సిపల్ సిబ్బందితో ఇంటింటా తిరిగి అవగాహన




**మెదక్ టౌన్ జూన్ 15 (సిరి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా శనివారం సి డి ఎం ఎ టీఎస్ హైదరాబాద్ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ సాయి కుమార్ మెదక్ పట్టణంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పట్టణంలోని వార్డ్ నెంబర్ 22 లో మున్సిపల్ సిబ్బందితో పాటు ఇంటింటికి తిరిగి తడి, పొడి మరియు హానికరమైన చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనమున కు అందించాలని, చెత్తను ఎట్టి పరిస్థితుల్లో ఇంటికి చుట్టు ప్రక్కల వేయకూడదని తెలిపారు. దోమలు పెరిగి అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉన్నదని, పందులు సంచరిస్తాయని అన్నారు. పట్టణంలో ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించడం జరిగింది. పట్టణంలోని డంపుయార్డు ను, డి ఆర్ సి సి సెంటర్ ను తనిఖీ చేసి డీ ఆర్ సి సి సెంటర్ కు సంబంధించిన పరికరాలు కొనుగోలు చేయుటకు సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏ బి సి నీ కూడా సందర్శించి అక్కడ జరుగుతున్న ఎనిమల్ స్టెరిలైజేషన్ కు సంబంధించిన వివిధ వివరాలను తెలుసుకొని సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిబ్బంది వార్డు లోని రోడ్డుకు ఇరు వైపున గల పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు వార్డు లోని మురికి కాలువలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ భవాని, ఇంచార్జీ శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వెంకటేష్, వార్డు అధికారులు, సానిటరీ జవాన్లు మరియు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శివకుమార్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



- తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా

**శివంపేట జూన్ 14(సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని పోతుల బోగూడ గ్రామంలో పందుల శివకుమార్,అనారోగ్యంతో మృతి చెందిన విషయం స్థానికులు శివంపేట మండలఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా దృష్టికి తీసుకువెళ్లారు .తక్షణమే గ్రామస్తుల కోరిక మేరకు వారి సొంత నిధుల నుండి 5000.వేల రూపాయల ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి అందజేయించారు. ఈ కార్యక్రమంలో పత్రాల పెంట గౌడ్, యువ నాయకుడు పత్రాల ప్రశాంత్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, గద్దె శ్రీకాంత్, మెట్టు బాబు, భాను గౌడ్, అంజి గౌడ్, పోచయ్య, కుశం, లక్ష్మణ్, స్వామి గౌడ్, వెంకటేష్, స్వామి మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జూదం ఆడుతున్న

# ముఠా అరెస్ట్

**మెదక్, జూన్ 14 (సిరి న్యూస్) :** నాగసానిపల్లిలో జూదంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి 13 మందిని అరెస్టు చేశారు. ఈ దాడి శనివారం జరిగింది. పట్టుబడిన వారి వద్ద నుంచి ₹14,330 నగదు, 3 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిపై కేసు నమోదు చేసి, పాపన్నపేట పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ డి. రాజా రెడ్డి తెలిపారు.జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ మాట్లాడుతూ యువత ఆన్‌లైన్ బెట్టింగ్, క్రికెట్ బెట్టింగ్, జూదం, పేకాట వంటి వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యకలాపాలు ఆర్థికంగా నష్టపరచడమే కాకుండా, కేసులు నమోదైతే ఉద్యోగ అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి సమాచారం తెలిస్తే తమకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. ఈ ఆపరేషన్‌లో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ డి. రాజా రెడ్డితో పాటు పిసిలు నాగరాజు, దత్తు, చిట్టిబాబు, ప్రశాంత్, బి.ప్రశాంత్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# తపాలా కార్యాలయం నిర్మించాలి

- ఎంపీ రఘునందన్ రావుకు వినతిపత్రం
- మండల బీజేపీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్

**శివంపేట్ జూన్ 14 (సిరి న్యూస్) :** శివ్వంపేట మండల కేంద్రంలో తపాలా కార్యాలయం నిర్మించాలని శివంపేట మండల బిజెపి సీనియర్ నాయకులు నారాయణ గారి వినోద్ ఆధ్వర్యంలో పెద్దగొట్టముక్ల గ్రామానికి విచ్చేసిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు కు వినతి పత్రం అందజేశారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు సానుకూలంగా స్పందించారు. ఈ వినతి పత్రం అందించినవారు స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోండల్ రావు, గౌడిగూడెం ప్రభు మండల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేడు మాత నల్లపోచమ్మ బోనాలు

- ముస్తాబు ఆయన ఆలయం



**మెదక్ టౌన్, జూన్ 14 (సిరి న్యూస్) :** మృగశిర కార్తెలు పురస్కరించుకొని మెదక్ జిల్లా కేంద్రంలోని ఆటోనగర్ లొ వెలిసిన మాత నల్ల పోచమ్మ ఆలయంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు బండ్ల ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు లింగారెడ్డి, మల్లారెడ్డి, రాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారికి వేధా బ్రహ్మన పండితులతో వెధమంత్రో చరణాల మధ్య పంచామృతంతో అభిషేకం పట్టు వస్త్రాలతో అత్యంత సుందరంగా వివిధ పుష్పాలతో అలంకరణ, విశేషాలంకరణ ప్రత్యేక పూజలు జరుగుతాయని తెలిపారు. అనంతరం అమ్మవారికి ఓడి బియ్యం సమర్పణ మరియు సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి బండ్ల ఊరేగింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ మరియు పరిసర గ్రామాలలోని ప్రజలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులై ఆలయ ధర్మకర్తలు కోరారు.

# వారానికోసారి వస్తా

- విభేదాలు వీడి పార్టీ కోసం పనిచేద్దాం
- ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్





**సిద్దిపేట జిల్లా, జూన్ 14 (సిరి న్యూస్):** నియోజకవర్గానికి వారానికోసారి వస్తానని..పార్టీలో విభేదాలు ఉంటే పక్కనపెట్టి సమిష్టి కృషితో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మంత్రి వివేక్ తెలిపారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా సిద్దిపేటకు వచ్చిన సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయం నుండి రంగదాంపల్లి చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం రంగదాంపల్లి చౌరస్తా వద్ద జిల్లా అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి, మంత్రితో కలిసి అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, విభేదాలు పక్కకు పెట్టి ఏ సమస్య ఉన్న పరిష్కరించుకుందామని, గతంలో సిద్దిపేట నియోజకవర్గంలో పార్టీ ఎంత బలంగా ఉందో అందరికీ తెలుసని, మళ్లీ అదేవిధంగా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ జెండాను ఎగురవేయాలని, గ్రామ గ్రామాన పార్టీ కోసం పని చేయాలని కోరారు. తన చిన్నతనంలో తండ్రి వెంకటస్వామి సిద్దిపేట ఎంపీగా ఉండి సేవ చేశారని.. ఇప్పుడు ఇన్చార్జ్ మంత్రిగా నాకు అవకాశం రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అతు ఇమామ్, గంప మహేందర్, దాస అంజయ్య, బొమ్మల యాదగిరి, దరిపల్లి చంద్రం, ముద్దం లక్ష్మి, ఎండి షాబుద్దీన్,ఖలీముద్దీన్, మార్క సతీష్, మీసం మహేందర్, వహీద్ ఖాన్, మెరుగు రాజు,పూజల గోపి, సాకి ఆనంద్,పయ్యావుల ఎల్లం, బిక్షపతి పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధ్యతగా విధులు నిర్వర్తిస్తా

- జిల్లా నూతన కలెక్టర్ హైమావతి





**సిద్దిపేట జిల్లా, జూన్ 14 (సిరి న్యూస్):** విధి నిర్వహణలో తన వంతు బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించి..ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తానని నూతన జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. శనివారం ఐడిఓసి లోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఉదయం కలెక్టరేట్ కు రాగా జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగర్వాల్, అబ్దుల్ హమీద్ లు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఛాంబర్ లో వేద పండితుల ఆశీర్వచనం తీసుకొని జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట, గజ్వేల్ ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది జిల్లా కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలే తన ప్రాధాన్యత కార్యక్రమాలని.. వాటిని జిల్లా ప్రజలకు సమర్ధవంతంగా అందించడమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. మినీ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి, ఆయా శాఖల జిల్లా అధికారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బదిలీపై వెల్లిన జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి నూతన జిల్లా కలెక్టర్ హైమావతికి పులబోకే అందించారు.



# అమీన్‌పూర్‌లో ఘనంగా వనమహోత్సవం

- మునిసిపల్ అధికారులతో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి



**అమీన్ పూర్ జూన్ 14 (సిరిన్యూస్) :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని చక్రపురి కాలనీలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మున్సిపాలిటీలలో నిర్వహిస్తున్న వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వన మహోత్సవం - మొక్కలు నాటుదాం కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, మొక్కల పెంపకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు ఖాళీ స్థలాలతో పాటు పార్కులు, గేటెడ్ కమ్యూనిటీలు, దేవాలయాలు, పరిశ్రమల ఆవరణలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాన్ని సందర్శించిన
# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**అమీన్‌పూర్, జూన్ 14 (సిరిన్యూస్) :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని చక్రపూరి కాలనీలో రిటైర్ ఉద్యోగులు తమ సొంత నిధులతో నిర్మిస్తున్న శివాలయాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు అని, నియోజకవర్గంలో వందలాది ఆలయాలు, మసీదులు, చర్చిలు నిర్మించామని, రాబోయే రోజుల్లో ఆలయ నిర్మాణానికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు..



# ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వీక్లీ పెరేడ్



- లీస్ శాఖలో ఫిజికల్ ఫిట్నెస్ కీలకం

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 14 (సిరి న్యూస్) :** పోలీసు పరేడ్ గ్రౌండ్స్ నందు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు సిబ్బందికి డియస్పీ నరేందర్ ఆద్వర్యంలో వీక్లీ పరేడ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఒక ప్రకటనలో ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో ఫిజికల్ ఫిట్నెస్ చాలా కీలకం అని, శారీరకంగా, మానసికంగా ఫిట్నెస్ తో ఉన్నప్పుడే ఎలాంటి పరిస్థితులలోనైనా విధులను సమర్ధవంతంగా నిర్వర్తించగలమని, ఫిట్నెస్ ను కాపాడుకోవడానికి ప్రతి రోజు వ్యాయామం, యోగా వంటివి చేయాలని సూచించారు. అధికారులు, సిబ్బంది వీధి నిర్వహణలో అంకిత భావంతో పని చేయాలని, తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. విఐపి పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్ గా విధులు నిర్వహించే అధికారులు విఐపి భద్రత విషయమై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయా పోలీసు స్టేషన్ పరిధిలో గల సస్పెక్ట్స్, హిస్టరీ షీటర్ల గురించి పూర్తి అవగాహన కలిగి, నిఘా ఉంచాలని అన్నారు. మన చుట్టూ జరుగుతున్న ఆస్థి సంబంధిత నేరాలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్స్, ఆన్లైన్ బెట్టింగ్స్ గురించి ప్రజలలో కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ వీక్లీ పెరేడ్ నందు ఎఆర్ డియస్పీ నరేందర్, ఆర్.ఐ.లు రామారావ్, రాజశేఖర్ రెడ్డి, ప్లటూన్ ఇంచార్జులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా
# ముందస్తు చర్యలు

**కొండాపూర్, జూన్ 14 (సిరి న్యూస్) :** కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో వర్షాకాల సమయంలో గ్రామాలలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలలో భాగంగా కందుకూరి మల్లేశం తన వార్డులో స్ప్రే పంపు ద్వారా పురుగుమందులు స్ప్రే చేయడం వార్డులో ఉన్న క్రిమి కీటకాలు దోమల వారి నుండి కాపాడుకోవడానికి చిన్న పిల్లలు ముఖ్యంగా గ్రామాలలో ఉన్నటువంటి వారు సీజనల్ వ్యాధులు, జ్వరము టైఫాయిడ్ మలేరియా వంటి వ్యాధుల దారుణ పడకుండా ముందస్తు చర్యగా నివసించే పరిసర ప్రాంతాలలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి నీటి నిల్వలు ఉండకుండా, దోమలు మురికి నీటిలో ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఇలాంటి వ్యాధుల బారిన పడకుండా ఉంటామని, ప్రజలందరూ చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.


# ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం

- సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 14 < (సిరి న్యూస్) :** అదిక ధరలకు విత్తనాలు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. సదాశివ పేట్ మండల కేంద్రం లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా కాలయాపనం చేస్తున్నదని అన్నారు. రైతులందరికీ రైతు రుణమాఫీ చేసిన మని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఆచరణలో ఎక్కడ పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు. వర్షాకాలం ప్రారంభమవు తున్న నేటికీ రైతులకు విత్తనాలు ఎరువులు అందుబాటులో లేకుండా ఉన్న పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నది అన్నారు. బ్యాంకుల ద్వారా రైతన్నకి రుణాలు ఇవ్వాల్సింది పోయి నేటికీ రుణాలు ఇవ్వకుండా ప్రభుత్వం బ్యాంకర్లు నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం చేస్తాం అని అన్నారు. ప్రజల్ని రైతులని సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి. ప్రవీణ్, సిపిఎం పార్టీ మండలం నాయకులు రమేష్ గౌడ్, భూషణం, టీ యెషబు,, దశరథ్ నర్సింలు, అనిల్, ఎండీ ఖయ్యూమ్, తదితరులు పాల్గొన్నారు.





## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన
# గాలి అనిల్ కుమార్



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 14 (సిరి న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన గాలి అనిల్ కుమార్ శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి గాలి అనిల్ కుమార్ పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని చెప్పారు.

# కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం



- మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ కమిటీలలో అన్నివర్గాలకు పెద్దపీట
- ముఖ్యమంత్రి రేవంత్‌కి తెలంగాణ సమాజమంతా రుణపడి ఉంటుంది
- బీసీలలో అత్యధికంగా ఉన్న ముదిరాజ్ సమాజానికి మంత్రి పదవి ఇవ్వడం ఇందుకు నిదర్శనం
- ముఖ్యమంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపిన నీలం మధు ముదిరాజ్

**పటాన్ చెరువు, జూన్14, (సిరి న్యూస్) :** సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మరోసారి రుజువైందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంత్రివర్గ విస్తరణతో పాటు టీపీసీసీ కమిటీల్లో అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శనివారం హైదరాబాద్ జుబ్లీహిల్స్ లోని వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తామని రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెడుతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణ తో పాటు టీపీసీసీ కమిటీలో అందరికీ సమ ప్రాధాన్యత కల్పించారని కొనియాడారు. రెండో విడతలో ఇచ్చిన మూడు మంత్రి పదవులు ఒకటి బీసీ లలో అత్యధికులైన ముదిరాజ్ సామాజిక వర్గంతో పాటు రెండు దళితులకు కేటాయించడాన్ని ఆయన స్వాగతించారు. బహుజనులతో పాటు యావత్ తెలంగాణ సమాజమంతా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి రుణపడి ఉంటామని తెలిపారు. యావత్ తెలంగాణ ప్రజల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం అభివృద్ధితో పాటు సమన్యాయాన్ని విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# నైతిక విలువలతో న్యాయవాద వృత్తిలో రాణించండి

- విద్యార్థులకు సూచించిన ప్రొఫెసర్ డాక్టర్ జి. రామ్ ధాన్
- విశ్వభారతి లా కాలేజీలో ఘనంగా ఫేర్ వెల్ వేడుకలు
- వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 14 (సిరి న్యూస్) :** న్యాయవాద వృత్తిలో నైతిక విలువలను పాటిస్తూ ముందుకు సాగాలని తెలంగాణ సారస్వత పరిషత్ ఓరియంటల్ కళాశాలలో చరిత్ర విభాగంలో పని చేస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ జి.రామ్ ధాన్ అన్నారు. సంగారెడ్డి సమీపంలోని ఒక ఫంక్షన్ హాల్లో విశ్వభారతి లా కాలేజీ ఫైనల్ ఇయర్ విద్యార్థుల ఫేర్ వెల్ వేడుక శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. రామ్ ధాన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. న్యాయవాద వృత్తిలో నైతిక విలువలు చాలా ముఖ్యమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కీలకంగా మారిందన్నారు. యువ న్యాయవాదులు దీనిని సవాల్ గా తీసుకొని.. ప్రతిభ చాటాలన్నారు. నిజాయతీగా పని చేస్తూ, జీవితంలో ఉన్నతంగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా క్విజ్, మూట్ కోర్టు, క్రికెట్.. తదితర పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్లు అందించారు. అనంతరం విద్యార్థులు తమ సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. విశ్వభారతి లా కాలేజీ కరెస్పాండెంట్ రవి అనంత, ప్రిన్సిపాల్ డాక్టర్ భవాని, అధ్యాపకులు గురుమూర్తి, రమ్యశ్రీ, తేజ, కీర్తి, తేజశ్రీ పాల్గొన్నారు.

# క్రేన్ కింద పడి వ్యక్తి మృతి



**గుమ్మడిదల జూన్ 14 (సిరి న్యూస్):** క్రేన్ కిందపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన గుమ్మడిదలలో చోటుచేసుకుంది. వివరాలకు వస్తే గుమ్మడిదల పురపాలక సంఘం బస్టాండ్ వద్ద కానుకుంట వైపు నుండి ఏపీ 28 బిహెచ్ 6653 క్రేన్ డ్రైవర్ ఫోన్ మాట్లాడుతూ వస్తుండగా రోడ్డుపై నుండి పోతున్న వ్యక్తి పై ముంగటి భాగం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తలభాగం పూర్తిగా పగిలిపోవడంతో వ్యక్తి ఎవరు అనేది స్థానికులు గుర్తుపట్టలేకపోతున్నారు.

## వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వారి

# ప్రతిష్టాత్మక కార్యక్రమం



**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూన్ 14 (సిరి న్యూస్) :** డాన్ టు డస్క్ లో భాగంగా కోటి రూపాయలకు పైగా సేవా కార్యక్రమాలు చేపట్టినట్టు ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ.. కాల్వ హరికృష్ణ తెలియజేశారు. జిల్లా V 105A పరిధిలోని రీజియన్ 1 లో వాసవి క్లబ్స్ సంగారెడ్డి (3 క్లబ్స్) ద్వారా పలు సేవాకార్యక్రమాలు చేపట్టారు, వీటిలో .. పోతిరెడ్డిపల్లి లోని శివాలయం తదితర దేవాలయాల్లో 6 సిమెంట్ బెంచీలు, పాత బస్ స్టాండ్, కొత్త బస్ స్టాండ్ లలో 400 మందికి ఉచిత షుగర్ వ్యాధి పరీక్షలు, చెప్పులు కుట్టేవారికి కిట్లు, రైతులకు ఎరువులు, వికలాంగులకు కిట్లు మొదలగునవి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అతిథిగా, బొజ్జా మధుసూదన్, రీజియన్ చైర్మన్ అల్లెంకి విజయ్ భాస్కర్, అంతర్జాతీయ నాయకులు చందా శ్రీధర్, పుల్లూరి ప్రకాష్, జిల్లా నాయకులు ఇరుకుల్ల ప్రదీప్ కుమార్, వనం నరేందర్, కొంపల్లి విద్యాసాగర్, నామా భాస్కర్, నామా శ్రీనివాస్, లక్ష్మణ్, చిలమకూరి నరేందర్, బీపేట వెంకటేశం, నామా పద్మ, అధ్యక్షులు చంద్రిక కరుణాకర్, నాళ్ళ అనురాధ, గుడికందుల రాజేందర్, అనితా, సుచరిత్ర, మాధవ్, చంద్రశేఖర్, కొత్త రవీందర్ మొదలగువారు పాల్గొన్నారు.

# అనాథకు ఎండీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు



**పటాన్ చెరువు, జూన్ 14 (సిరి న్యూస్) :** అమీన్పూర్ మండలం బీరంగూడ లోని ఎంపీపీఎస్ స్కూల్ సమీపంలోని టిఫిన్ సెంటర్ వద్ద ఓ గుర్తుతెలియని వ్యక్తి ఆకస్మాత్తుగా కింద పడిపోయారు. అక్కడ ఉన్న స్థానికులు వెంటనే స్పందించి ఆయన ను సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధృవీకరించారు. పోలీసులు అన్ని మార్గాల ద్వారా ఆ వ్యక్తి వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించినా, అతని ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యులు లేకపోవడంతో, చివరి సారి గౌరవంగా వీడ్కోలు చెప్పే బాధ్యతను ఎం డి ఆర్ ఫౌండేషన్ తన భుజాలపై వేసుకుంది. మానవత్వం శాశ్వతం అనే సూక్తి మేరకు సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఎం డి ఆర్ ఫౌండేషన్ అంత్య క్రియలు తంతు తన పై వేసుకుంది. వెంటనే తగిన ఏర్పాట్లు పూర్తి చేసి అంత్య క్రియలు జరిపించారు. ఫౌండేషన్ సేవా బాధ్యత ప్రశంసనీయం అని పలువురు కొనియాడారు.

# స్వచ్ఛ భారత్ 100 రోజుల కార్యక్రమం



- పట్టణ పరిశుభ్రత లక్ష్యంగా ముందుకు
- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి



**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూన్ 14 (సిరి న్యూస్) :** సంగారెడ్డి లోని 38 వార్డులలో శానిటేషన్, మురికి కాలువలు, ముళ్ల పొదలు, రోడ్డుపైన ఉన్న చెత్తచెదారాన్ని శుభ్రం చేసి డంపింగ్ యార్డ్ కు తరలించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ర్ తెలిపారు. సంగారెడ్డి లోని పలు వార్డులలో ఈరోజు శానిటేషన్ ఉదయం ఐదు గంటల నుండి ఇంకా కొనసాగుతూనే ఉంది. వార్డ్ ఇన్చార్జులు దగ్గర ఉండే శానిటేషన్ వ్యవస్థను దగ్గర ఉండి పరిసరాల పరిశుభ్రత, మరియు రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా ప్రజల అవగాహన సదస్సు తీసుకు వస్తున్నట్టు కమిషనర్, శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజలు కూడా వారి వంతు లో భాగంగా రోడ్ల పైన ఇంటి మధ్యల చెత్తాచెదారం వేయకుండా మున్సిపల్ ఆటోలు ట్రాక్టర్ల లోనే తడి చెత్త పొడి చెత్త వేయాలని ప్రజల భాగస్వామ్యం ఉంటేనే పట్టణం పరిశుభ్రంగా ఉంటుందని, అందరి సహకారంతోనే పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందామని కమిషనర్ తెలిపారు. ఈరోజు ప్రధాన రోడ్ల వెంబడి, 13వ వార్డులో చెత్తను తీసుకెళ్లి డంపింగ్ యార్డ్ లో వేయడం జరుగుతుందని, తోపుడు బండ్లు, మార్కెట్లో చెత్తాచెదారం వేయకుండా అక్కడ ఉన్నటువంటి ట్రాక్టర్ లోనే వేస్టేజ్ వేయాలని, చేపల మార్కెట్ కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించడం జరిగిందని, కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, శానిటేషన్ ఇన్స్పెక్టర్, లింభాజీ, వార్డు ఇన్చార్జీలు, కమిషనర్ పాల్గొన్నారు. అంతేకాకుండా వర్షాలు పడితే వార్డుల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, వెంటనే రోడ్లపై ఉన్న గుంతలను పూర్తి చేయాలని వార్డు సభ్యులు, కోరుతున్నారు. డంపింగ్ యాడ్ పెద్ద సమస్యగా మారిందని జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా చేసి యంత్రాలను తీసుకు వచ్చే ఏర్పాట్ల గురించి కలెక్టర్ తో చర్చిస్తామని సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# కేవీపీఎస్ సామాజిక ఉద్యమ శిక్షణ తరగతులు ప్రారంభం

- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్




**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 14 (సిరి న్యూస్) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి మనువాదులు కుట్రలు కుతంత్రాలు చేస్తుందని రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు అందరూ ఐక్యం కావాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ పిలుపునిచ్చారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా సామాజిక ఉద్యమ శిక్షణ తరగతులు సంగారెడ్డి లోని సుందరయ్య భవన్లో ప్రారంభమైనాయి.. ఈ క్లాసులకు ముఖ్య అతిథిగా హాజరైన అతిమేల మానిక్ ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన లక్ష్యాలు గల కెవిపిఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో దళితులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో పోరాటాలతో హెచ్చరించారు. ఈ శిక్షణ తరగతులకు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్ ప్రిన్సిపల్ గా వ్యవహరించారు.. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, న్యాయవాది సుభాష్, కొటారి నర్సింలు, జిల్లా సహాయ కార్యదర్శులు గణపతి, రాజు, దాసు, జిల్లా కమిటీ సభ్యులు జయకుమార్, జయరాం, గంగారాం, సుధాకర్, నాయకులు దత్తు, శ్రీనివాస్, శ్రీకాంత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్లోళ్ల సంగమేశ్వర్‌కి ఘన సన్మానం



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 14 (సిరి న్యూస్) :** వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు పట్లోళ్ల సంగమేశ్వర్ కి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా నియమించినందుకు గాను శనివారం ఘనంగా సన్మానించడం జరిగింది . మొదటగా రుద్రారం దగ్గరలో గల గణేష్ టెంపుల్ లో పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం వీరశైవ లింగాయత్ లింగబలిజ కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమం జిల్లా కమిటీ సభ్యులు అధ్యక్షులు పృథ్వీరాజ్, గౌరవ అధ్యక్షులు ధనంజయ, కోశాధికారి గోవురాజు ఉపకోశాధికారి శివకుమార్ ఉపాధ్యక్షులు రాజేశ్వర స్వామి సంగిశెట్టి శివకుమార్ వివిధ మండలాల నుంచి విచ్చేసినటువంటి లింగాయత్ బంధువులు, రాయికోడు సంఘం సభ్యులు అధ్యక్షులు పవన్ కుమార్, ఝూరాసంఘం కేతకి సంగమేశ్వర టెంపుల్ అధ్యక్షులు చెంద్ర శేఖర్, రాష్ట్ర సంఘ నాయకులు పాల్గొన్నారు, కాంగ్రెస్ పార్టీ యువజన ప్రధాన కార్యదర్శి వినయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీబీపేట్ గ్రామంలో చిరుత సంచారం

- భయంతో వణికిపోతున్న గ్రామస్తులు

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 14 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం, కల్హేర్ మండలం, బీబీపేట్ గ్రామంలో శనివారం మధ్యాహ్నం ఓ చిరుతపులి సంచారం భయాందోళనలకు గురిచేసింది. జనావాసాల మధ్యలోకి చిరుతపులి ప్రవేశించడంతో స్థానిక ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు. బీబీపేట్ గ్రామానికి చెందిన, కల్హేర్ మండలం మాజీ జెడ్పీటీసీ గుండు మోహన్ ఇంట్లోకి అకస్మాత్తుగా చిరుతపులి చొరబడటం కలకలం రేపింది. ఇంట్లోకి ప్రవేశించిన చిరుతను చూసి కుటుంబ సభ్యులు షాక్ కు గురయ్యారు. ప్రాణభయంతో బయటికి పరుగులు తీయడంతో పరిసర ప్రాంతమంతా ఒక్కసారిగా ఉలిక్కిపడింది.




### భయంతో వణికిపోతున్న గ్రామస్తులు

సమాచారం అందుకున్న గ్రామస్థులు వెంటనే అప్రమత్తమయ్యారు.పెద్దపెద్ద శబ్దాలు చేస్తూ, చిరుతను భయపెట్టి బయటకు తరిమివేయడానికి ప్రయత్నించారు. అయితే, చిరుత ఎటువైపు వెళ్లిందో స్పష్టత లేకపోవడంతో గ్రామం మొత్తం భయంతో వణికిపోయింది. చిరుతపులి తిరిగి వచ్చి దాడి చేస్తుందేమోనన్న భయంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి సాహసించడం లేదు. గ్రామస్థులు తక్షణమే అటవీ శాఖ అధికారులు రక్షణ చర్యలు తీసుకోవాలని, తమకు భద్రత కల్పించాలని కోరుతున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ రేంజ్ అధికారులు చిరుతపులి గుర్తులను, ఇతర వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు తెలియజేశారు. గ్రామంలో ప్రస్తుతం హై అలర్ట్ కొనసాగుతోంది.

# రక్తదానంలో యువత ముందుండాలి



**సిద్దిపేట జిల్లా, జూన్ 14 (సిరి న్యూస్) :** రక్తదానంలో యువత ముందుండాలని.. రక్తదానం..ఒక ప్రాణదానమని సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని గడిచిన ఆరు నెలల్లో అత్యవసర సమయంలో రక్తదానం చేసిన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో శాలువాతో సత్కరించి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తదానం వల్ల కేవలం ఇతరులకు సహాయం చేయడమే కాకుండా దాతలకు కూడా ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశ్రీత్ కుమార్, స్థానిక కౌన్సిలర్ వడ్లకొండ సాయికుమార్, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ డా.శ్రావణి, ఆర్ ఎం ఓ సదానందం, టెక్నికల్ సూపర్వైజర్ చంద్రం,బిఅరెస్ నాయకులు పిండి అరవింద్,పవన్ దాతలు కానిస్టేబుల్స్ శ్రీనివాస్, దాసరి శేఖర్ పాల్గొన్నారు.

